# పార్టీ కోసం పనిచేసే వారందరికీ పదవులు తప్పనిసరి

**ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి**

ఏదుల మండలం 11( వార్త నిర్భయం)ఏదుల మండలంలో జరిగిన సభపార్టీ కోసము పనిచేసే వారందరికీ పదవులు తప్పనిసరి అని వనపర్తి శాసనసభ్యులు తూడిమేగారెడ్డి అన్నారు.బుధవారము ఏదుల మండల కేంద్రంలో నిర్వహించిన కమిటీ ఎన్నిక కార్యక్రమానికి వనపర్తి జిల్లా పార్టీ,డిసిసిబి అధ్యక్షులు, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే.శివసేనారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ. ఎదుల మండల కేంద్రం నుండి మాచుపల్లి, తుర్కదిన్నె గ్రామాలకు కూడా రోడ్లు వేయిస్తామని,అలాగే అన్ని విధాల మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు.రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ ఏదుల పరిసర గ్రామాలకు అప్పట్లో మన ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా తాగు, సాగునీరు రావడం జరిగిందని, ఇంకా అదనంగా 3 ఎకరాలకు సాగునీరు అందించే ఏర్పాటు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మన ఉమ్మడి జిల్లాకు లక్ష కోట్లు నిధులు మంజూరు చేశారని అన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో గ్రామ, బూత్ అధ్యక్షులు కీలకమని పార్టీ ఎదగాలంటే వీరు ప్రాధాన్యత ఎక్కువ పాత్ర ఉన్నదని అన్నారు. గ్రామస్థాయిలో నాయకులనే నమ్మాలని అందుబాటులో ఉండే వ్యక్తిని మండల అధ్యక్షునిగా ఎన్నుకోవాలని, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.గ్రామ సర్పంచ్ కన్నా, గ్రామ అధ్యక్షులు కీలకం అని, కొత్తవారికి కూడా పార్టీలో తీసుకొని, వారికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని



సూచించారు. కార్యక్రమంలో గ్రామ కాటముని పరశు రాంసర్పంచ్ యాదవ్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పందెం సుఖేందర్ రెడ్డి,ఇతర గ్రామాల నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచులు, ఉప సర్పంచ్లు, మండల నాయకులు, కార్యకర్తలుపెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేశారు.

# రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి తరపున పండ్లు పంపిణీ

జడ్చర్ల మార్చి 11 వార్తా నిర్భయం

ముస్లింలు పవిత్రంగా నిర్వహించుకునే రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రాష్ట్ర మాజీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి తరపున జడ్చర్ల లోని మస్జిద్ లో పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జడ్చర్ల పట్టణ కేంద్రంలోని కూరగాయల మార్కెట్ ప్రక్కన ఉన్న గాపురియా మజ్జిద్ లో ముస్లిం మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో మసీద్ కమిటీ సభ్యులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు పిట్టల మురళి మాట్లాడుతూ రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి జడ్చర్ల లోని ప్రతి మజిద్ కు ప్రతి ఏటా పండ్లు పంపిణీ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. లక్ష్మారెడ్డి సెక్యులర్ భావాలు కలిగిన నాయకుడని కులమతాలకు అతీతంగాపనిచేసే గుణం కలిగిన నాయకుడు డాక్టర్ సి లక్ష్మారెడ్డి అని అన్నారు.మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ధనిష్ మాట్లాడుతూ ముస్లింలు ఉపవాస దీక్ష ముగింపులో తనవంతు సహకారం ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి గత 22 సంవత్సరాలుగా జడ్చర్ల పట్టణ కేంద్రంలోని దాదాపు 30 మసీదులలో ప్రతి ఏటా రంజాన్ మాసంలో పండ్లను అందజేస్తున్నట్లు మహమ్మద్ అలీ ధనిష్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి కి ముస్లింలు నిరంతరం వెన్నంటుగా ఉండాలని పేర్కొన్నారు. లక్ష్మారెడ్డి నిరుపేదల పక్షాపతి అన్ని వర్గాలను కలుపుకొని నాయకత్వం తనదని అన్నారు. ఈ కార్యక్రమంలో



మాజీ మార్కెట్ చైర్మన్ టిఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు పిట్టల మురళి, మహ్మద్ హఫీజ్ ఉర్ రెహమాన్, మహ్మద్ ఆలీ దనిష్, ఇంతియాజ్ అహ్మద్ ఖాన్, కొండల్, శ్రీకాంత్, గడ్డం ఖలేబ్,సుభాన్ , అలీ అక్బర్,అజహర్, నిజామ్, అమీర్ వుద్దిన్, హబిబ్,మహమూద్, తదితరులు పాల్గొన్నారు

# పదో తరగతి భవిష్యత్తుకు పునాది

**పేదరికం నిర్మూలనకు ఉన్నత విద్య**

**చదువుపై దృష్టి సారించాలి ఉన్నత లక్ష్యాలను సాధించాలి**

**మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి**

దేవరకద్ర మార్చి 11 వార్త నిర్భయం : -

పేదరిక నిర్మూలనకు ఉన్నత విద్య ఎంతో అవసరమని దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చైర్మన్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ 10 పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు పునాది లాంటిదని విద్యార్థులు లక్ష్యంతో చదవలన్నారు. వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ ఇంటి నిర్మాణానికి పై అంతస్తుల భవనం నిర్మించ దానికి గట్టి పునాది ఎంత అవసరమో..అలాగే విద్యా



ర్థుల ఉన్నత చదువులకు పదవ తరగతి అంతకంటే ఎక్కువ అవసరమని అన్నారు. విద్యార్థులు కష్టమనకుండా ఇష్టపూర్వ కంగా క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించాలి, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించేందుకు నిరంతరం శ్రమించాలని సూచించారు. పేదరికం నుంచి వచ్చిన మనం చదువు ద్వారానే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చుని, అందుకే విద్యను ఎప్పటికీ నిర్లక్ష్యం చేయకూ డదని అన్నారు.



మెరుగైన సమాజ నిర్మాణంలో ఉపాధ్యా యుల పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలో మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షిం చారు. అనంతరం చైర్మన్ వైస్ చైర్మన్ లను ఉపా ధ్యాయ బృందం శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎస్సై నాగన్న, నాయకులు పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భీమేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి అఖిలపక్షాల కుల సంఘాల డిమాండ్

జడ్చర్ల మార్చి 11 వార్తా నిర్భయం,

మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం నాగసాల గ్రామానికి చెందిన భీమేష్ (32( గత కొన్ని రోజుల క్రితం పోస్టుమార్టం నిమిత్తం బాదేపల్లి ప్రభుత్వాసుపత్రిలో ఉంచిన శవాన్ని కుక్కలు పిక్కు తిన్న సంఘటన చోటుచేసుకుంది. ఈ నేపధ్యంలో భీమేష్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఎక్స్గ్రేషియా తో పాటు అన్ని విధాల ఆదుకోవాలని బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పరామర్శించాలని డిమాండ్ చేస్తూ జడ్చర్ల అంబేద్కర్ కళాభవన్ లో బీఆర్ఎస్,బిజెపి, బీసీ జాగృతి సేన, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో అఖిలపక్ష ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య మాట్లాడుతూ: స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి జడ్చర్ల పర్యటనకు వచ్చి నాగసాలలో మరణించిన భీమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించక పోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. బాధలో ఉన్న కుటుంబాన్ని బాధ్యతగా భావించి పరామర్శించాల్సిన ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. భీమేష్ కుమారుడు పాఠశాలకు వెళ్తే విద్యార్థులు ఉపాధ్యా యులు చులకనగా మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని భీమేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ యాదవ్ మాట్లాడుతూ భీమేష్ కుటుంబానికి తగిన న్యాయం చేయవ లసిన బాధ్యత ఎమ్మెల్యేపై ఎంతైనా ఉందని పేర్కొన్నారు. బిమేష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా తుమ్మెర గ్రామంలో జరిగిన ఘటన మరువకముందే జడ్చర్లలో మరో సంఘటన జరగడం బాధాకరమని అన్నారు.జడ్చర్ల ఆసుపత్రిని 50 పడుతల నుండి 100 పడకల పెంచుతున్నట్లు వార్తలు వస్తున్నాయని ఆసుపత్రి స్థాయి పెంపుతో పాటు తగిన సిబ్బంది కూడా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా బాలవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ కుక్క పీక్కు తిన్న సంఘటన జడ్చర్లలో జరిగితే స్థానిక ఎమ్మెల్యే మాత్రం సారాయి గురించి మాట్లాడడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. ప్రజల సమస్యలతో పాటు బాధలో కూడా అండగా ఉండాలని



అన్నారు. సారాయి అమ్మకాలు ముందే జరిగితే రాష్ట్రంలో మరణాలకు కారణం అవుతుందని పేర్కొన్నారు .గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం సారాయి బంద్ చేసినట్లు గుర్తు చేశారు. బాధ్యతగా వ్యవహరించి బాధ్యత కుటుంబానికి అండగా ఉండాలని ఎమ్మెల్యేని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పిట్టల మురళి, బీసీ జాగృతి సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునందన్ చారి, కరాటే శీను కొండల్,మురళీ,చీకూరి శివ,గున్న శ్రీనివాస్ యాదవ్,వేంకట్, తదితరులు పాల్గొన్నారు

# సౌకర్యాలు కల్పించాలి





సూర్యాపేట బ్యూరో మార్చి 11 వార్త నిర్భయం

ఈ నెల 21న రంజాన్ పర్వదినం పురస్కరిం చుకుని ఈద్గా వద్ద జరుగుతున్న ఏర్పాట్లను బుధవారం మునిసిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పండగ రోజుల వేలాదిమంది ముస్లిం సోదరులు ఈద్గాకు చేరుకుని ప్రార్థనలు చేస్తారు అని అన్నారు. ఈద్గామైదానంలో చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయాలని అన్నారు. పరిసరాలను పరిశు భ్రంగా ఉంచేందుకు పారిశుధ్య పనులు చేపడుతున్నారు అని తెలిపారు. ప్రార్థనకు వచ్చే ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పండగ రోజున నీటి వసతి కల్పించాలన్నారు. పట్టణంలోని అన్ని మసీదుల వద్ద పారిశుధ్య పనులు చేపట్టాలని,

విద్యుత్ బల్బులు లేని చోట బల్బులను ఏర్పాటు చేయాలని, మసీదుల వద్ద ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మొరిశెట్టి లక్షాధి,కౌన్సిలర్స్ సంద్రపాటి విజయ్ కుమార్, రాపర్తి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ,డి ఈ సత్య రావు, శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, 13 వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా మహేష్, రమేష్, ఉప్పలయ్య, రసూల్, చాంద్ పాషా, రఫీ, చౌకత్ అలీ, బిక్షం, సాయి, జవాన్ రఫీ, వార్డు ఆఫీసర్ నరేష్, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం ప్రగతి వైపు అడుగులు వేస్తుంది:

**ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి**



చిన్న చింతకుంట మార్చి 11 ( వార్త నిర్భయం); చిన్న చింతకుంట మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్యశాల పి హెచ్ సి లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ శశికాంత్, పి హెచ్ సి వైద్యాధికారి శిరీష హైదరాబాద్ నుండి విచ్చేసిన డా దివ్య, డా చైతన్య, డా రాజా రాజేశ్వరి, డా రాహుల్, డా ప్రణవి, డా భరత్ ప్రముఖ వైద్యులతో నిర్వహించిన వైద్య శిబిరం ను పరిశీలించి, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిళ సంఘాల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీల కోసం ప్రత్యేకంగా తయారు చేసిన పౌష్టికాహారం సంబంధించి తయారు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధుల్లో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేవల్లి కేజీబీవీ లో బాలికలకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం .



రేవల్లి మార్చి 11 (వార్త నిర్భయం)

ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా బుధవారం రాష్ట్రీయ బాల స్వస్థత కార్యక్రమ వైద్యులు , మండల వైద్య అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం ను ఏర్పాటు చేసి ఆరు రకాల వైద్య సేవలు రేవల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో విద్యార్థిని లకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. విద్యార్థిని లకు స్త్రీ వ్యాధి నిపుణులు, కంటి వైద్య నిపుణులు, దంత వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించడం జరిగింది.రాష్ట్రీయ బాల స్వస్థత కార్యక్రమ వైద్యాధికారి డా అనిత, డా కిషోర్, పిడియాట్రిక్ డా శరత్ చంద్ర, గనెకలోజిస్ట్ డా శిరీష, డెంటిస్ట్ డా మాధవి, రేవల్లి ప్రభుత్వ వైద్యుడు(కంటి వైద్య నిపుణుడు ) డా పవన్ కుమార్ రెడ్డి,జనరల్ పిజిషన్ డా మనీష, పర్మాసిస్ట్ శివకుమార్,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న నీలి మహేష్



దేవరకద్ర, మార్చ్ 11 వార్త నిర్ణయం : - పాలమూరు ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నెలివిడి గ్రామానికి చెందిన ఆంజనేయులుకి ా పాజిటివ్ రక్తం అవసరం ఉందని డాక్టర్లు చెప్పడంతో వెంటనే ఆంజనేయులు కుటుంబ సభ్యులు సోను సూద్ ఫౌండేషన్ కు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన ఫౌండేషన్ నెంబర్ అయినటువంటి కౌకుంట్ల మండలానికి చెందిన నీలి మహేష్ హాస్పిటల్ కు చేరుకున్నారు. ఆంజనేయులకి శీ పాజిటివ్ రక్తం అవసరమని వైద్యులు చెప్పారు. వెంటనే నీలి మహేష్ స్వచ్ఛందంగా ముందుకొచ్చి శీ పాజిటివ్ రక్తం ఇచ్చి, ఏడోసారి, రక్తదానం చేసి ఆంజనేయులుని కాపాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబ్బు అవసరం ఎప్పుడు వస్తుందో మనకు అందరికీ తెలుసు, ఒకరోజు కాకపోయినా మరొక రోజు చెల్లించవచ్చు. కానీ మనిషి ప్రాణానికి ఎప్పుడు ఏ ఆపద వస్తుందో తెలియదు. దయచేసి అందరూ ఆలోచించి మీయొక్క బ్లడ్ గ్రూప్ ఏంటో చెక్ చేసుకుని అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేయండి అని కౌకుంట్ల మండలానికి చెందిన నీలి మహేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సోను సూద్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ పండ్లు పంపిణీ



జడ్చర్ల మండలం వల్లూరు గ్రామం లో రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ శ్రీ లక్ష్మారెడ్డి తరపున ముస్లిం మైనార్టీలకు రంజాన్ మాసం పురస్కరించుకొని ఉపవాస దీక్ష ముగింపులో పండ్లు పంపిణీ చేశారు గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ముస్లింలకు భిన్నత్వంలో ఏకత్వం ఉన్న భారత దేశంలో ఐక్యమత్య చట్టం మెలగాలని కోరారు కులమతాలకతీతంగా పనులు నిర్వహించుకోవాలని పేర్కొన్నారు.బిఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షుడు వీరేష్,ఈ కార్యక్రమంలో గ్రామ మసీద్ ఇమామ్ జహంగీర్ గౌరవాధ్యక్షుడు అధ్యక్షుడు ఇంతియాజ్, అహ్మద్,బాబు జాని, మహమూద్,నల్లాల పాషా, సలాం, గౌస్, ఖాజా పాషా, వార్డు సభ్యులు షేరు,రూప్ సింగ్, నవాబ్, చాంద్ పాషా, నిరంజన్,ఖదర్,జబీ,ఖలీల్,సోహేల్,ఆర్మన్,షఫీ, శంకర్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు

# వార్డులో ప్రతి సమస్యను పరిష్కరిస్తాము




సూర్యాపేట బ్యూరో మార్చి 11 వార్త నిర్భయం

వార్డులో ప్రతి సమస్యను పరిష్కరిస్తామని మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 28వ వార్డు కౌన్సిలర్ సంద్రపాటి విజయ్ కుమార్ వార్డులో పర్యటించారు. 28వ వార్డులో ఎన్నో ఏళ్ల నుండి డ్రైనేజీ సమస్యతో బాధపడుతున్నారని దానికి శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. వార్డులో వచ్చే మున్సిపాలిటీ వాహనాలకు తడి పొడి చెత్తలను వేరుగా అందించాలని అన్నారు.కాలువలు శుభ్రం చేయించాలని, వర్షపు నీటి ప్రవాహా నికి ఎక్కడా అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగం, అమ్మకాలపై దాడులు, తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధిం చాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మొరిశెట్టి లక్షాధి, శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, డి ఈ సత్యరావు, యార్కచర్ల శివకుమార్, అంజద్(కూలర్), నజీర్ రాచకొండ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.